లోక్‌సభ ఎన్నికల సమయంలో
బీజేపీ నేతలు వసూళ్లు

- గెలవక ముందే ఇటువంటి పరిస్థితి
- గెలిస్తే ఏ పరిస్థితి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు
- మాజీమంత్రి జోగు రామన్న

మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, మే 11 : లోక్‌సభ ఎన్నికల వేల బీజేపీకి చెందిన ప్రధాన నేతలు వసూళ్లకు పాల్పడుతూ వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి జోగు రామన్న అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలువురు బీజేపీ కీలక నేతల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీకి చెందిన ముగ్గురు కీలక నేతలు ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలాగా మారి ఎన్నికల చందాలను వసూలు చేస్తున్నారన్న విషయం ప్రతికల్లో వచ్చిందన్నారు. గతంలోనూ వీరు పెద్ద ఎత్తున వ్యాపారాలు చేశారని, ఇతర దేశాల్లోనూ వీరికి వ్యాపారాలు ఉన్నాయని వివరించారు. స్వయంగా ఆర్ఎస్ఎస్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న బడా వ్యాపారులను లక్ష్యంగా చేసుకుంటూ బహిరంగ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే మరింత ప్రమాదకర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. తాను ఎన్నికల్లో గెలిచిన ఓడినా ఎన్నడూ అవినీతికి పాల్పడలేదని , అవిషయం ప్రజలకు సైతం స్పష్టంగా తెలుసన్నారు. హిందూ సిద్ధాంతాలపై కనీస అవగాహన లేని నేతలు బీజేపీలో చేరి రాజకీయాలు చేస్తుండడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీలో ఇన్‌చార్జి మంత్రి సీతక్క ఉండి కూడా జనాలురాలేదని, బీజేపీ ర్యాలీలో సైతం జనాలు కనిపించలేదన్నారు. తాము అధికారంలో లేనప్పటికి కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ, పట్టణ అధ్యక్షుడు అజయ్, మాజీ మార్కెట్ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, కో ఆప్షన్ ఏజాజ్, సభ్యులు రాజు, రాము, నాయామ్, పర్వీన్‌సుల్తానా పాల్గొన్నారు.

1500 మంది పోలీసులతో బందోబస్తు

ఎదులాపురం, మే 11 : ఈ నెల 13వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు 1500 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. శనివారం స్థానిక పోలీస్ హెడ్‌కార్టర్స్‌లో ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి వద్ద సంబంధిత రూట్‌మొబైల్ వాహనం అధికారి , ఉన్నతాధికారుల నంబర్లను తెలియజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వంద మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహిస్తూ ఎటువంటి డబ్బు, మద్యం ఇతర బహుమతి వస్తువులు అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రజలను క్యూలైన్లలో ఉండే విధంగా చూడాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీలు సమైజాన్ రావు, సురేందర్ రావు, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, ప్రకాశ్, సురేందర్‌రెడ్డి, సీహెచ్ నాగేందర్, హసీబుల్లా, సీఐలు, ఎస్ఐలు, ఆర్ఐలు , సిబ్బంది పాల్గొన్నారు.

వరి, జొన్నలు కొనకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం

తాంసి(తలమడుగు), మే 11 : రానున్న రెండు, మూడు రోజుల్లో రైతులు పండించిన జొన్న, వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనకుంటే కలెక్టరేట్‌ను ముట్టడిస్తానని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శనివారం తలమడుగు, తాంసి మండలాల్లోని కప్పర్ల, లింగి గ్రామాల్లో రైతులు పండించిన వరి జొన్నను చూపిస్తూ ఎమ్మెల్యేకు తమ గోడును విన్నవించుకున్నారు. జొన్నలు ప్రభుత్వం కొనట్లేదని బయట ఎండబెట్టిన జొన్న ఆకల వర్షంతో తడిసి ముద్దై వాసన వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేదారేశ్వర్ రెడ్డి, అభిరాం రెడ్డి, కన్వీనర్ వెంకటేశ్, రాంకిషన్, రమాకాంత్, రవికాంత్ యాదవ్, రత్న ప్రకాశ్, అండె ఆనంద్, మండల ప్రధాన కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

కొనుగోళ్లలో వేగం పెంచాలి

దిలావర్‌పూర్, మే 11 : రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని నిర్మల్ కలెక్టర్ అశిష్ సంగ్వాన్ నిర్వాహకులకు సూచించారు. దిలావర్‌పూర్‌లో బన్సపల్లి సహకార సంఘం, గుండంపల్లిలోని రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. నిర్వాహకులతో మాట్లాడారు. రైతుల వద్ద నుంచి తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే గోదాంలకు తరలించాలని సూచించారు. ఆయన వెంట ఆర్డీవో రత్నకళ్యాణి, ఏవో స్రవంతి, ఆర్ఐ సంతోష్‌కుమార్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

PUBLIC NOTICE

All the general public here by informed that **Abdul Khaleel S/o Abdul Babu, Occ: Business, R/o H.no. 10-12, Vidyanagar Khanapur, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the shopping complex bearing with MP no. 5-52/18, admeasuring 200 Sq. feet = 22.22 Sq. yards = 18.57 Sq. meters situated at Thimmapur village, R/M Khanapur, Dist. Nirmal, Telangana State which is bounded by East: shop no. H.no. 5-52/16, West: 40' wide ANK functional road, North: shop no. H.no. 5-52/1, South: 10' feet passage. At present **Abdul Khaleel S/o Abdul Babu** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
Shastrinagar, South Nirmal,
Dist. Nirmal 504106, Cell:9959298938

PUBLIC NOTICE

All the general public here by informed that **Nazeer Ahmed S/o Lateef Ahmed, Occ: business, R/o H.no. 8-1-91, Shanthinagar, Nirmal, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open plot No. 26 in Sy.No. 428/6 admeasuring 78.00 Sq yards situated at Bhainsa town, within the Municipality Bhainsa, Mandal: Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by East: Nala, West: 20' wide road, North: existing 20' wide road and South: plot no.27. At present **Nazeer Ahmed S/o Lateef Ahmed** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s. Shriram Finance Ltd., Branch: Bhainsa for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
Shastrinagar, South Nirmal,
Dist. Nirmal 504106, Cell:9959298938

బోథ్: రోడ్ షో నిర్వహిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్, జడ్పీటీసీ సంధ్యారాణి, నాయకులు — బజార్‌హత్నూర్‌లో... — ఉట్నూర్‌రూరల్ : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ — ఇచ్చోడ : మాట్లాడుతున్న మండల కన్వీనర్ కృష్ణారెడ్డి

కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



తాంసి: గొల్లఘాట్‌లో మహిళలతో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, మే 11 : పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన మాయమాటలు, వాగ్దానాలు నమ్మి మోసపోవద్దని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శనివారం మండలంలోని తేజాపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రోజుకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. అందుకే కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ ఎలేటి రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లె నాగ్‌కిసింగ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, ప్రదీప్, శ్రీకాంత్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, జితేందర్‌రెడ్డి, ముఖేశ్, భూమన్న, సాగర్, సురేందర్‌రెడ్డి, నర్సారెడ్డి, అడెల్లు, మధుకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి

తాంసి(తలమడుగు), మే 11 : అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ విమర్శించారు. శనివారం తలమడుగు మండలంలోని సుంకిడి, కుచులాపూర్, లింగి, తాంసి మండలంలోని కప్పర్ల, జామిడి, హస్నాపూర్, గోట్కూరి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రత్న ప్రకాశ్, మహేందర్, సాకి ఆనంద్‌రావ్, కేదారేశ్వర్ రెడ్డి, అభిరాం రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రఘున్న, రమణ, వెంకట్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, నాగారెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.

కాంగ్రెసివి అన్ని అబద్ధాలే

జైనథ్, మే 11 : పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు వరంలాంటి కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం దరఖాస్తు చేసుకునేందుకు వీలు లేకుండా చేస్తోందని, రూ.లక్షా 16 వేలు పక్కన పెట్టి కేవలం మహిళలకు రూ.2500 పింఛన్ అని మభ్యపెట్టిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బాలాపూర్ గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ జక్కుల వినోద్ యాదవ్, నాయకులు గోవిందర్‌రావ్, దీపక్ పాటిల్, నాగారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోథ్‌లో రోడ్ షో

బోథ్, మే 11 : బోథ్‌లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతుగా శనివారం ఎంపీపీ తుల శ్రీనివాస్ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కాంగ్రెస్ ఐదు నెలల పాలన చూసి ప్రజలు విసిగిపోయారన్నారు. బీజేపీతో ఏమి అభివృద్ధి జరగదని తెలిసిపోయిందన్నారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సక్కును గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, సుభాష్, శ్రీధర్ రెడ్డి, రమణ గౌడ్, ఎల్క రాజు, సత్య నారాయణ, రఫీ, శ్రీధర్ రెడ్డి, ప్రశాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్‌లో..

బజార్‌హత్నూర్, మే 11: బజార్‌హత్నూర్‌లో బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సల్మాన్, సుకుమార్, శ్రీనివాస్, సాయి పాల్గొన్నారు.

జామ్ గ్రామంలో..

సారంగాపూర్, మే 11: జామ్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ బోసాని భోజన్న, బీఆర్ఎస్ నాయకుడు చిన్నోల్ల నర్సయ్య ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిన్నయ్య, రమేశ్, గంగయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేయండి

దిలావర్‌పూర్, మే 11 : న్యూలోలం, సిర్గాపూర్, సాంగ్వీ, గుండంపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కేసీఆర్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ సుభాష్ రావు, మాజీ ఎంపీపీ ఏలాల అమృత చిన్నరెడ్డి, నాయకులు ఆనందం, వార్డు సభ్యులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

లోకేశ్వరం మండలంలో..

లోకేశ్వరం, మే, 11 : మండలంలోని బిలోలి, పుస్పూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రావు, ప్రభాకర్‌రావు, ముస్తఫా, సాయరెడ్డి, సుధాకర్, లక్ష్మణ్, సాయినాథ్ పాల్గొన్నారు.

కల్లూరు, అందకూర్‌లో..

కుంటాల, మే 11 : కల్లూరు, అందకూర్‌లో పార్లమెంట్ ఎన్నికల ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యురాలు పడకంటి రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పెంటవార్ దశరథ్, జాగృతి అధ్యక్షుడు బోగ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ దాసరి కిషన్, దత్తు, వంశీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముథోల్ మండలంలో..

నేరడిగొండ : ఇంటింటి ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్

ముథోల్, మే, 11: మండలంలోని ఆష్టా, బ్రహ్మణ్‌గాం, గన్నోరా, రువ్వి, విట్టోలి గ్రామాల్లో ముథోల్ తాలుకా సమన్వయ సమితి సభ్యుడు లోలం శ్యాంసుందర్ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంగాధర్, విఠల్, బాబు, గణపతి, అర్జున్, ప్రకాశ్, గంగాధర్, ఆష్టా మాజీ సర్పంచ్ అశోక్ పాల్గొన్నారు

పెద్దబెల్లాల్‌లో..

కడెం, మే 11 : పెద్దబెల్లాల్‌లో బీఆర్ఎస్ నాయకులు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు అందజేశారు. అనంతరం కరపత్రాలు అందించి పదేళ్లలో కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి వివరించి బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజేందర్, సన్ని, బాలరాజ్, రాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

పెంబి మండలంలో..

పెంబి, మే 11 : ఆదిలాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంతో పాటు తాటిగూడ గ్రామంలో ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, నాయకులు భూక్యా గోవింద్, గాండ్ల శంకర్, విలాస్, రియాజ్ పాల్గొన్నారు.

సక్కు గెలుపుతో సమస్యలు పరిష్కారం

దస్తురాబాద్, మే 11 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపుతో అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని పెంబి జడ్పీటీసీ భూక్యా జానుబాయి అన్నారు. మండలంలోని అకొండపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ఇచ్చోడ, మే 11 : రాష్ట్రంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పార్లమెంట్‌లో గళమెత్తడం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మండల కన్వీనర్ కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్, రమేశ్, లక్ష్మి, వెంకటేశ్ పాల్గొన్నారు.

కారును మరిస్తే కష్టాలపాలవుతాము

ఉట్నూర్ రూరల్, మే 11 : కారును మరిస్తే కష్టాలపాలవుతామని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ అన్నారు. మండల కేంద్రంలోని పలు వీధుల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సాడిగే రాజ్ కుమార్, రామగిరి వాసు, దినేశ్, అన్వేశ్, జావిద్, తాజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, మే 11 : ఘన్‌పూర్‌లో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, గంగన్నపేట్ , దంతన్‌పల్లిలోని ముస్లిం కాలనీ, ఎస్సీ కాలనీ, తాటిగూడ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో లక్కారం మాజీ ఉపసర్పంచ్ కోల సత్తన్న, నాయకులు మహేందర్, భూమన్న, తబిత, రంజనాబాయి, సురేశ్, గవాస్కర్, ఆశన్న, కేశవ్, అజ్జు, హుస్సేన్, అజీజ్, గిరి, దంతన్‌పల్లి బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు సులేమన్‌యాఫై, మోతీలాల్, సురేశ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

నేరడిగొండ మండలంలో..

నేరడిగొండ, మే 11 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జహీర్, ఎంపీటీసీ పండరి, నాయకులు రాథోడ్ రవీందర్, సద్దాం, లచ్చన్న, ధన్‌రాజ్, లక్ష్మణ్, శేఖర్, సుజిల్, జాదవ్ పవన్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రదీప్, జాదవ్ గణేశ్, గులాబ్‌సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంగ్వీలో..

జైనథ్, మే 11 : సాంగ్వి గ్రామంలో ఎంపీపీ మార్నెట్టి గోవర్ధన్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాసం నర్సింగ్‌రావ్, మాజీ సర్పంచ్ నిమ్మల రమేశ్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అందించిన ఘనత బీఆర్ఎస్‌దే

నర్సాపూర్(జీ), మే 11: తెలంగాణ రాష్ట్రానికి సంక్షేమ ఫలాలను అందించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని పార్టీ మండలాధ్యక్షుడు తొడిశెట్టి సుదన్ అన్నారు. పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కట్కం దత్తాద్రి, అజయ్, రాములు పాల్గొన్నారు.

గొరాపూర్‌లో..

ఇంద్రవెల్లి, మే 11 : గొరాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, అమ్జద్, సుఫియాన్, శివాజీ, జిలానీబేగ్, మడావి భీంరావ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు

ఇచ్చోడ(సిరికొండ), మే 11 : ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ చెప్పే మాయ మాటలు నమ్మొద్దని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సిరికొండలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటన్న, ఎంపీటీసీ పర్వీన్ లతీఫ్, మాజీ ఉపసర్పంచ్ తోకల చందు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఇక్బాల్, పట్టణాధ్యక్షుడు బియ్యాల మల్లేశ్, గొర్ల రాజన్న పాల్గొన్నారు.

గిరి గ్రామాలను అభివృద్ధి చేస్తా

భీంపూర్, మే 11 : గిరి గ్రామాలాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గొల్లఘాట్ గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడి వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాంసి(కే) గ్రామంలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కారు గుర్తుకు ఓటేసి ఆత్రం సక్కుని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు కల్చప్ యాదవ్, సంతోష్, నరేందర్, నారాయణ పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఎడ్ల బండి ఎక్కి ప్రచారం చేస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి : గొరాపూర్‌లో.. సారంగాపూర్ : జామ్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దిలావర్‌పూర్: న్యూలోలంలో..

కడెం: పెద్దబెల్లాల్‌లో..

నర్సాపూర్(జీ) : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జైనథ్: సాంగ్వీలో..

పెంబి : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లోకేశ్వరం : కూలీలకు కరపత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నేరడిగొండలో..

వీడిన హత్య కేసు మిస్టరీ

- ప్రేమ వ్యవహారమే కారణం..
- విలేకరుల సమావేశంలో ఎస్పీ జానకి షర్మిల

వివరాలు వెల్లడిస్తున్న నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్ అర్బన్, మే 11 ఃనిర్మల్ పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల తెలిపారు. శనివారం నిర్మల్ పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ పట్టణంలోని బుధవార్‌పేట్ కాలనీకి చెందిన అబ్దుల్ జిషాన్, గాజుల్ పేట్ కాలనీకి చెందిన మహ్మద్ సుమైర్ ఇద్దరు స్నేహితులు. వీరు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నాలుగేండ్ల క్రితం అబ్దుల్ జిషాన్(మృతుడు) ఒక అమ్మాయిని ప్రేమించాడు. ఆ తర్వాత కొద్ది రోజులకు వీరి మధ్య మనస్పర్థాలు రావడంతో విడిపోయారు. ఈ క్రమంలో అదే అమ్మాయిని మహ్మద్ సుమైర్(నిందితుడు) గత కొద్ది నెలల నుంచి ప్రేమిస్తున్నాడు. ఈ విషయం అబ్దుల్ జిషాన్‌కు తెలియడంతో వీరిద్దరి మధ్య గొడవలు జరిగాయి. శుక్రవారం సుమైర్‌తో అబ్దుల్ జిషాన్ మాట్లాడేది ఉంది రమ్మని ఫోన్ చేశాడు. పట్టణంలోని మినీ ట్యాంకు బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్దకు మాట్లాడేందుకు వెళ్లాడు. అప్పటికే అబ్దుల్ జిషాన్ తన స్నేహితులైన అజ్మత్, మతిన్‌తో ఉన్నాడు. వీరు ముగ్గురు కలిసి జీకే హాస్పిటల్ వెనుక మాట్లాడుకుందామని వెళ్లారు. అక్కడికి వెళ్లిన తర్వాత మేమిద్దరం పర్సనల్‌గా మాట్లాడుకుంటాం అనగా.. అజ్మత్, మతిన్ కొద్ది దూరం వెళ్లగా అంతలోనే మహ్మద్ సుమైర్ వెంట తెచ్చుకున్న కత్తితో జిషాన్‌ను గొంతు, వీపుపై దాడి చేశాడు. అడ్డుగా వచ్చిన మతిన్‌పై కత్తితో దాడి చేశాడు. తీవ్ర గాయాలైన వీరిద్దరిని ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి జిషాన్ మృతిచెందాడు. గాయపడ్డ మతిన్‌ను చికిత్స నిమిత్తం నిజామాబాద్‌కు తరలించారు. నిందితుడు మహ్మద్ సుమేర్‌ను శనివారం అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తం మరకలతో కూడిన బట్టలు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. గంటల్లోనే హత్య కేసును ఛేదించిన డీఎస్పీ గంగారెడ్డి, పట్టణ సీఐ అనిల్ కుమార్‌ను ఎస్పీ అభినందించారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

భైంసా, మే 11 : పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆర్ఐ జైరావ్ శనివారం పరిశీలించారు. ప్యాన్లు, తాగునీరు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఆయన వెంట పోలింగ్ సిబ్బంది ఉన్నారు.

నగదు పట్టివేత

జైనథ్, మే 11 : పిప్పర్‌వాడ చెక్‌పోస్టు వద్ద శనివారం ఉదయం ఎస్ఎస్‌టీ మెజిస్ట్రేట్ జ్ఞానేందర్ షా ఆధ్వర్యంలో రూ.1.48 లక్షల నగదును పట్టుకున్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ న